

## హామీలు సంతృప్తికరంగా లేవు : సిఐటియు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

మున్సిపల్ కార్మికుల సమ్మె తాత్కాలికంగా వాయిదా వేశామని, హామీలు సంతృప్తికరంగా లేవని సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్చలు సానుకూలంగా జరిగినప్పటికీ కార్మికులందరూ పూర్తి సంతృప్తి చెందలేదని పేర్కొన్నారు. చర్చల్లో అభ్యంతరాన్ని (డీసెంటు) ఇచ్చామని చెప్పారు. మినిట్స్ కాపీ వచ్చిన తరువాత ఒప్పుకున్న జీత భత్యాలు, సమ్మెకాలం జీతం, కేసుల ఎత్తివేత, ఇంజినీరింగ్ కార్మికుల సమస్య పరిశీలనకు కమిటీ, క్లాప్ డ్రైవర్ల సమస్యల పరిష్కారంపై ఉత్తర్వులు రావాల్సి ఉందని తెలిపారు. రూ.21 వేల వేతనానికి తోడు అదనంగా రెండువేలు లేదా మూడువేలుపెంచాలని, ఒకనెల బోనస్ ఇవ్వాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని పేర్కొన్నారు.



దువ్వూరు : జగన్ చిత్రపటం చుట్టూ తిరుగుతూ గొబ్బెమ్మ ఆట ఆడుతున్న అంగన్వాడీలు

# గొబ్బెమ్మ ఆటతో నిరసన

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ వైఎస్ఆర్ జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 31వ రోజుకు చేరుకుంది. వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగించారు. జగన్ చిత్రపటానికి మధ్యలో ఉంచి గొబ్బెమ్మ ఆటతో నిరసన తెలియజేశారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. . ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.

- ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం
- 31వ రోజూ కొనసాగిన సమ్మె
- పార్టీలు, ప్రజల నుంచి పెరుగుతున్న మద్దతు

**దువ్వూరు :** మండల కేంద్రమైన స్థానిక ప్రభుత్వ సముదాయాల ఎదుట వినూత్న రీతిలో జగన్ ఫొటో పెట్టుకుని అంగన్వాడీ కార్యకర్తలు గొబ్బెమ్మలు ఆట ఆడి తమ నిరసనను వ్యక్తం చేశారు ఇప్పటికైనా వతమమీద కరుణించి రావాల్సిన సదుపాయాలు వెంటనే తీర్చాలని నినాదాలుచేశారు. 31 రోజుగా వివిధ రూపాలలో ఆందోళన చేసినా ఇంతవరకు ప్రభుత్వంలో చలనం లేదని వాపోయారు. **జమ్మలమడుగు :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను అణచివేసేందుకు నోటీసులు ఇచ్చి సమ్మెను ఆపాలని ప్రయత్నం చేస్తుందని, తాము నోటీసులకు భయపడే ప్రసక్తే లేదని, తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేంత వరకు సమ్మెను ఆపేది లేదని జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు చీంగన్వాడి యూనియన్( సిఐటియు) నాయకులు భాగ్యమ్మ, లక్ష్మీదేవి పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలోని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 31 రోజుకు చేరడంతో కుర్చీలను తలపై పెట్టుకుని వినూత్న రీతిలో అంగన్వాడీలు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో జమ్మలమడుగు సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, సిపిఎం పట్టణ కార్యదర్శి యేసుదాసు, ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ బాధ్యులు వినయ్ కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, నరసమ్మ,కులాయమ్మ, అంగన్వాడీలు పాల్గొన్నారు. **కడప అర్బన్ :** అంగన్వాడీల సమ్మెలో భాగంగా గురువారం కలెక్టరేట్ చేపట్టిన రిలే దీక్షలు గురువారం నాటికి ఆరవ రోజుకు చేరుకున్నాయి. సమ్మె 31వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మనోహర్, ఎఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి అంగన్వాడి నాయకులు బి.లక్ష్మీదేవి, మంజుల మాట్లాడుతూ చిన్నపిల్లలకు విద్యాబుద్ధి నేర్పించి వారికి చదువు పైన అభిరుచి కలిగించే విధంగా అంగన్వాడీలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వకుండా వారి చేస్తున్న సమ్మెపై ఎస్మా చట్టం జీవో నంబర్ 2 విడుదల చేసి సమ్మెను అణచివేయాలని చూడడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీ నాయకులతో చర్చలు జరిపి కనీస వేతనం పెంచి, గ్రాట్యుటీ అమలు చేయాలని తమ డిమాండ్లను సాధించేవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. సంఘీభావంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా, సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాస్ రెడ్డి, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి బద్వే మద్దిలేటి డివైఎఫ్ఐ డిఎం ఓబులేసు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సునీల్ కుమార్ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎంపి అంజలీదేవి, దీప, వివిధ సిఐటియు నాయకులు పవన్, ఉదయ్ పాల్గొన్నారు. **అంగన్వాడీలను అడ్డుకున్న పోలీసులు** సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు పి.పి. వావా. కడప కలెక్టరేట్లో సమావేశానికి హాజరయ్యారు. గురువారం అంగన్వాడీలు ఆయనను కలిసి ఎందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. చివరకు సిఐటియు నగర జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్‌ను సమావేశ హాలుకు అనుమతించారు. **చాపాడు :** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మండల నాయకురాలు సుజాత మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల పట్ల చిన్నచూపు చూ స్తుందన్నారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సామరస్యంగా నిరసన తెలియజేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా బెదిరింపు ధోరణితో పాటు దిగుతోందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **మైదుకూరు :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో విఫలమైందని అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం మైదు కూరు సిడిపిఒ కార్యాలయం ముందు నిరాహార దీక్షను చేశారు కార్యక్ర మంలోధనలక్ష్మి, భారతి చెన్నమ్మ, రిజ్వాన, అనురాధ, శ్యామల, సాయి లక్ష్మి, రామతులసి, లతా, రాధా, రమాదేవి, లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు ప్రశాంతి, వెంకటసుబ్బమ్మ, రామసంజమ్మ, వేదమ్మ, మహాలక్ష్మి, సిద్దేశ్వరి, వసుమతి, పుష్పలత, పద్మావతి, భాగ్యలక్ష్మి, హబీబ్, శోభ పాల్గొన్నారు. **షోకాజ్ నోటీసులు అందజేత..** నెల రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె కారణంగా అ తమ విధులకు హాజరు కాలేదంటూ ఐసి డిఎస్ ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులను అంద జేశారు. మైదుకూరు ఐసి డిఎస్ ప్రాజెక్టు పరిధిలో రెండు రోజులుగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, మహిళా పోలీసులు నోటీసులను అంగన్వాడీ కేంద్రాలకు అతికి చారు. **ఎర్రగుంట్ల :** అంగన్వాడీల వేతనాలు పెంచాలని నిరసనలు తెలుపుతున్న వారిపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం దారుణమని సిపిఎం సీనియర్ నాయకులు బయన్న తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న అంగన్వాడీ కార్యకర్తలకు మద్దతుగా గురువారం సిపిఎం సీనియర్ నాయకులు బయన్న నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. నెల రోజులుగా నిరసనలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం రిలే దీక్షలు చేపట్టారు. ముందుగా ప్రభుత్వ దిష్టిబొమ్మను తహశీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా తీసుకెళ్లి శివాలయం సర్కిల్లో దహనం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, ఐద్వా నాయకురాలు ముంతాజ్ బేగం, అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి, పద్మ, విజయ, సువార్తమ్మ, రాజీ, రాణి, గురుదేవి, శివమ్మ, సునీత, అర్బన్ సెంటర్ల అంగన్వాడీలు పాల్గొన్నారు.



జమ్మలమడుగు : కుర్చీలు నెత్తిన పెట్టుకుని నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు

## 'ఎస్మా'ను ఎత్తివేయాలి : ప్రజా సంఘాలు

**ప్రజాశక్తి- కడప అర్బన్**

అంగన్వాడీల వేతనాలు పెంచాలని, ఎస్మా చట్టాన్ని ఎత్తివేయాలని, జీవో నంబర్ 2 రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. గురువారం నగరంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, టిడిపి, సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ బిఎస్పి ఆర్.ఎస్.పి, హేతువాద సంఘం. లోక్ సత్తా, పార్వర్డ్ బ్యాక్, డిహెచ్‌పిఎస్, బిసి సంఘం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, విద్యా వేదిక పార్టీల, సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజులుగా అంగన్వాడీ వర్కర్స్ ప్రజా స్వామ్య పద్ధతిలో వేతనాలు పెంచాలని సమ్మె చేస్తు ఉంటే ప్రభుత్వం విధుల్లో చేరాలని బెదిరించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రభుత్వం జిల్లా అధికారుల ద్వారా చర్యలు తీసుకుంటామని చెప్పడం బెదిరించడానికి నిదర్శనం అన్నారు. కార్మికులను చర్చల పేరుమీద కాలయాపన చేస్తూ అంగన్వాడీలను తీవ్ర మనోవేదనకు గురి చేయడం దారుణమని తెలిపారు. కార్య క్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నారాయణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్య దర్శులు జి.శివకుమార్ వి,అన్వేష్, టిడిపి అధికార ప్రతినిధి బాలదాసు సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు డబ్ల్యు రాము,రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి , బిసి సంఘం జిల్లా కన్వీనర్ అవ్వారు మల్లికార్జున, హేతువాద సంఘం జిల్లా కన్వీనర్ సిఆర్‌వి ప్రసాద్, బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు గుర్రప్ప, లోక్ సత్తా నాయకులు దేవర కృష్ణ, ఆర్ఎస్‌పి నాయకులు సుబ్బరాయుడు, ఫార్వర్డ్ బ్యాక్ నాయకులు జయవర్ధన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సునీల్ కుమార్, విద్యావేదిక నాయకులు ప్రసాద్, మాల మహానాడు నాయకులు రాజు, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు, రైతు కూలి సంఘం రవి, టిడిపి నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరసయ్య, గురవయ్య, సురేష్ జిల్లా కమిటీ సభ్యులు రాయప్ప పోలయ్య పాల్గొన్నారు

## రాజంపేట వైసిపి ఇన్‌ఛార్జిగా 'ఆకేపాటి'



**కడప ప్రతినిధి :** రాజంపేట వైసిపి ఇన్‌ఛార్జిగా ఆకేపాటి అమరనాధరెడ్డి దక్కించు కున్నారు. వైసిపి అధిష్టానం తరుపున సజ్జల, బొత్స సత్యనారాయణ గురువారం రాత్రి విడుదల చేసిన జాబితాలో అమ రనాధరెడ్డి పేరు ప్రకటించారు. ప్రస్తుత ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి 2015, 2019 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, వైసిపి తరుపున టికెట్లను దక్కించుకుని గెలుపొందిన సంగతి తెలిసిందే. తాజాగా మూడవ దఫా వైసిపి తరుపున టికెట్ దక్కించుకుని ఎన్నికల బరిలో దిగాలనే ప్రయత్నం బెడిసి కొట్టినట్లు తెలు స్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల టికెట్ల కేటాయింపుల్లో సర్వేల్లో ఆదరణ కలిగిన అభ్యర్థులకు టికెట్లను ఖరారు చేస్తున్న నేపథ్యంలో రాజంపేట నియో జకవర్గంలో బీసిలను విస్మరించడం, గడప గడపకూ కార్యక్రమాల ఆధారంగా ప్రజావ్యతిరేకతను తగ్గించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలించ లేదని తెలుస్తోంది.

## పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

**కడప అర్బన్ :** విద్యాశాఖ ఆదేశాలను అమలు చేయకుండా సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం డిఇఒ రాఘవరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలకు సెలవులు ప్రకటించినా కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలలు విద్యాశాఖ ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకుండా యధేచ్ఛగా తరగతులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెను విరమింపజేయండి

**కడప అర్బన్ :** ప్రభుత్వం సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి పంతాలకు పోకుండా అంగన్వాడీ సమ్మెను విరమింపజేయాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ విజ్ఞప్తి చేశారు. గురువారం సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తుంటే ప్రభుత్వం సమస్యను సానుకూలంగా పరిష్కరించకపోవడం సమంజసం కాదన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని సమ్మెలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు గోవిందు పాల్గొన్నారు.

## ప్రయివేట్ టీచర్లపై ఒత్తిడి ఆపాలి : డివైఎఫ్ఐ

**ప్రజాశక్తి - కడప అర్బన్**

జిల్లాలోని ప్రయివేట్, కార్పొరేటు విద్యా సంస్థలలో సంక్రాంతి సెలవులకు ప్రయివేట్, ఉపాధ్యాయులకు ఇవ్వకుండా అడ్మిషన్ల పేరుతో ప్రయివేట్ ఉపాధ్యాయులపై ఒత్తిడిని ఆపాలని, అటువంటి విద్యా సంస్థల యాజమాన్యాలపై విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్ డిమాండ్ చేశారు. గురువారం డిఇఒ రాఘవ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం సంక్రాంతి పండుగ పూట వారం రోజుల ముందు సొంత ఊర్లకు వెళ్లాలని ఆశగా సంతోషంగా వెళ్తుంటారని, ప్రయివేట్ ఉపాధ్యాయులకు మాత్రం ఎక్కడికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. ప్రయివేట్ ఉపాధ్యాయులను వేధిస్తున్న విద్యా సంస్థల యామాన్యాలు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో లో ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు,రవి కుమార్,కృష్ణ కాంత్ పాల్గొన్నారు.

## సర్వే చేయడం దుర్మార్గం : కెవిపిఎస్

**ప్రజాశక్తి- పోరుమామిళ్ల**

పేదల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్న తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ మండల కార్యదర్శి, మండల అధ్యక్షులు సుందరయ్య, రత్నం పేర్కొన్నారు. పట్టణంలోని కెవిపిఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ రంగసముద్రం పంచాయతీలోని 1263 సర్వే నెంబర్‌లో 20 సంవత్సరాలుగా పేదలు, నిరుపేదలు ,దళితులు, మైనార్టీలు అక్కడే గుడిసెలు వేసుకొని చిన్నపాటి రూములు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. 20 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వమని అడిగితే తహశీల్దార్ వారి ఇళ్లను కూల్చి వేయించడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మండలకమిటి సభ్యులు రవి, రత్నమయ్య పాల్గొన్నారు.



కడప ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు సంబరాల్లో విద్యార్థులు, అధ్యాపకులు

# వైసిపి సిట్టింగుల్లో గుబులు

**వైసిపి సిట్టింగుల్లో గుబులు రేగుతోంది. వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సర్వే ఆధారంగా టికెట్లు ఖరారు చేయనుండడం ఆందోళనకు కారణమని తెలుస్తోంది. సర్వేలను ఆధారం చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా 72 మందికిపైగా అభ్యర్థులను మార్చనున్నట్లు అందుతున్న సంకేతాలు వెలువడిన నేపథ్యంలో కడప, అన్నమయ్య జిల్లా పరిధిలోని 13 అసెంబ్లీ స్థానాల్లో ఏడుగురు ఎమ్మెల్యేల్లో అయోమయం నెలకొంది. ఐదు అసెంబ్లీ స్థానాల పరిధిలోని ఆశావహులు అభ్యర్థిత్వానికి నువ్వానేనా అనే రీతిలో కొనసాగుతుండడం కంటిమీద కునుకుపడని పరిస్థితి నెలకొంది. వీరందరూ సిఎం పేషీలోని ఓ కీలక ఐఎఎస్ అధికారిని ప్రసన్నం చేసుకునే పనిలో పడినట్లు సమాచారం.**


- సర్వే ఆధారిత ఖరారుతో కలవరం
- ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేల్లో గందరగోళం
- ఐదుగురు ఎమ్మెల్యేల్లో టెన్షన్..టెన్షన్..

**ప్రజాశక్తి - కడప ప్రతినిధి**

ఉమ్మడి జిల్లాలో టికెట్ల ఫైట్ పతాక స్థాయికి చేరుకుంది. ప్రతిపక్ష టిడిపి, జనసేన సమ న్వయంతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో వైసిపి అప్ర మత్తమైంది. ప్రతిపక్ష పార్టీల పొత్తు ప్రభావం కని పించే ప్రాంతాలపై దృష్టి సారించింది. కడప జిల్లాలో కడప, పులివెందుల, బద్వేల్, అన్న మయ్య జిల్లాలో రాయచోటి, పీలేరు, తంబళ్లపల్లి మినహా మిగిలిన ప్రాంతాలపై తీవ్రంగా కసరత్తు చేస్తోంది. సార్వత్రిక ఎన్నికలకు రెండేళ్ల ముందు నుంచే గడప గడపకూ పేరుతో ఎమ్మెల్యేల పట్ల ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని తగ్గించే ప్రయత్నం చేసింది. వెనుకబడిన ఎమ్మెల్యేలను గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే.

### వైసిపిలో నువ్వానేనా

మూడు నెలల వ్యవధిలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో టికెట్లు లభించని ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తోంది. కడప జిల్లా పరిధిలోని కమలాపురం, మైదుకూరు, జమ్మల మడుగు, అన్నమయ్య జిల్లాలో రాజంపేట, మదనపల్లి ఎమ్మెల్యేల టికెట్లు కేటాయింపులపై నీలినీడలు అలముకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కడప జిల్లాలోని మైదుకూరు, కమలాపురం అభ్యర్థు లను పిలిపిం చుకుని చర్చించినట్లు సమా చారం. పులివెం దుల, ప్రొద్దు టూరు, బద్వేల్, రైల్వేకోడూరు, రాయచోటి, పీలేరు, తంబళ్లపల్లి మినహా కడపలో డిప్యూటీ సిఎం, ఆయన సోదరుడు, మాజీ మంత్రి ఖలీల్‌బాషా కుమారుడు, ఇతర మైనార్టీ నాయ కునితో కలిపి ఐదుగురు, కమలాపురంలో ఎం



ఎల్ఎతో పాటు, ఆయన సమీప బంధువు ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, సహ మరొకరు, మైదు కూరులో ఎమ్మెల్యే కుమారుడు, సిఎం సమీప బంధువులు ఇద్దరు, జమ్మల మడుగులో ఎమ్మెల్యే తోపాటు పులివెందులకు చెందిన కీలక నేత, రాజంపేటలో ఎమ్మెల్యేతోపాటు జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, వీరబల్లి ప్రాంతానికి చెందిన నాయకుడు, మదన పల్లిలో ఎమ్మెల్యే తోపాటు మరో మైనార్టీ నాయకులు నిసార్‌అహ్మద్ వంటి ఆశావ హులు టికెట్ కోసం పోటీ పడుతు న్నట్లు తెలుస్తోంది. టికెట్లు కేటాయించడంపై గందరగోళం నెలకొంది.

### సర్వేలతోనే దిశానిర్దేశం

అధికార వైసిపిలో సర్వేల ఆధా రంగానే టికెట్లు లభించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సుమారు నాలుగు, ఐదు సర్వేలను ముందు ఉంచుకుని నియోజకవర్గాల వారీగా సర్వేలు తేల్చిన ప్రజాదరణ కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. గడప గడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యేల పనితీరును పరిశీలించి నిర్ణయం తీసు కుంటున్నట్లు తెలుస్తోంది. కడప జిల్లాలో మైదు కూరు, అన్నమయ్య జిల్లాలో రాజంపేట ఎమ్మెల్యేలు గడప గడపకూ కార్యక్రమంలో ఆశించిన పనితీరు ప్రదర్శించడంతో నిర్లక్ష్యం నెలకొనడంతో గుర్తించి హెచ్చరించిన సంగతి తెలిసిందే.

### ఓ ఐఎఎస్ చుట్టూ ప్రదక్షిణలు

ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యే అభ్యర్థిత్వాల కోసం సిఎం పేషీకి క్యూ కట్టినట్లు సమాచారం. ఆ ఐఎఎస్ ఆఫీసర్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి ఆయన రాజకీయపరమైన అంశాలు తనకేమీ సంబంధమని వాపోతున్నట్లు తెలిసింది. ఎమ్మెల్యేల తాకిడికి భరించలేక కరోనా పేరుతో నాలుగు రోజుల పాటు సెలవుపై వెళ్లినట్లు సమాచారం. ఏదేమైనా సర్వేల ఆధారంగా టికెట్లు ఖరారు చేస్తుండడంతో అధికార పార్టీ అభ్యర్థుల్లో ఎవరికి టికెట్లు లభిస్తాయోననే టెన్షన్ నెలకొంది.

## కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- సఫాయి కరంచారీ జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పి.పి.వవ**

**ప్రజాశక్తి - కడప**



మాట్లాడుతున్న జాతీయ కమిషన్ సభ్యులు

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, కుటుంబ భద్రత, సంక్షేమం కోసం సఫాయి కర్మచారీ జాతీయ కమిషన్ నిరంతరం పాటుపడుతోందని కమిషన్ సభ్యులు డాక్టర్ పి.పి.వవ పేర్కొన్నారు. గువారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో జిల్లాలోని సఫాయి కరంచారీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిఆర్ఒ అధ్యక్షతన ఏర్పాటైన సమావేశానికి జాతీయ కమిషన్ సభ్యులతోపాటు నగర కమిషనర్, ఎస్‌పి సాంఘిక శాఖ డిడి సరస్వతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సఫాయి కరంచారీ వ్యవస్థ జాతీయ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ఈ రోజు సమాజం ఆరోగ్యకరంగా, ఆహ్లాదకరంగా ఉందంటే సఫాయి కరంచారీ వ్యవస్థలోని పారిశుధ్య కార్మికుల శ్రమ ఫలితమే అన్నారు. పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబాలు ఆరోగ్యవంతంగా ఉంటేనే నగరాలు, పట్టణాలు, గ్రామాలు ఆరోగ్యవంతంగా ఉంటా యన్నారు. కమిషనర్ మాట్లాడుతూ సఫాయి కరంచారీ కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకుం టున్నా మన్నారు. అంతకుముందు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు చెందిన పారిశుధ్య కార్మికులు హాజరై వృత్తి పరంగా, ఆర్థికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ సుధాకర్ రెడ్డి, డిపిఒ ప్రభాకర్ రెడ్డి, ఎస్‌సి, బిసి కార్పొరేషన్ల ఇడిలు డాక్టర్ హెచ్ వెంకటసుబ్బయ్య, జయసింహా, ఎస్ఎస్ఎ పిఒ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ హిమదేవి, సంబందిత శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు, శానిటరి ఇన్‌స్పెక్టర్లు సఫాయి కరంచారీ యూనియన్ నాయకులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## జన వికాస్ సేవలు అభినందనీయం : డిఇఒ

**ప్రజాశక్తి - కడప అర్బన్**



మాట్లాడుతున్న డిఇఒ రాఘవరెడ్డి

జన వికాస సేవలు అభినందనీయమని డిఇఒ రాఘవరెడ్డి, జిల్లా కోర్టు డిడి ఖాదీరునిస్సా అన్నారు. గురువారం నగరంలోని వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు తాహిర్ ఆధ్వర్యంలో సంస్థ రూపొందించిన సేవ్ గర్ల్ చైల్డ్ అనే నినాదంతో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పేదలను ఆదుకోవడానికి 12 ఏళ్ల నుంచి ఎన్నో సేవలు నిర్వహిస్తున్న తాహిర్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఎంఇఒ నారాయణ, అల్ ఇండియా బ్యాక్ వర్డ్ క్లాసెస్ జిల్లా అధ్యక్షులు రమణ, ఐయుఎంఎల్ పార్టీ జిల్లా అధ్యక్షులు అలీ షేర్, జన వికాస్ రాష్ట్ర కార్యదర్శి యునస్ బాషా, జన వికాస్ కన్వీనర్ పి మన్సూర్ అలీఖాన్, సంస్థ డైరెక్టర్ తారీక్ అలీ, సంస్థ ప్రతినిధులు క్రెసెంట్ జిలాని బాషా, డాక్టర్ శ్రీనివాసులు, సి ఎస్ నాసర్ అలీ,ఇషాక్, విక్టర్, అప్నా కడప ఫజల్,రాజేష్ పాల్గొన్నారు.

## చిరువ్యాపారులకు ఆర్థిక భరోసా : కలెక్టర్

**ప్రజాశక్తి - కడప**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'జగనన్న తోడు' పథకం చిరు వ్యాపారుల జీవితాల్లో ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోందని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి మంత్రులు, సంబంధిత ముఖ్య కార్యదర్శులతో కలిసి 'జగనన్న తోడు' పథకం 8వ విడత లబ్ది మొత్తాన్ని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుంచి కలెక్టర్‌తోపాటు డిఆర్‌డిఎ పీడీ ఆనంద్‌నాయక్, మెప్మాపీడీ సురేష్ రెడ్డి, ఎల్‌డిఎం దుర్గా ప్రసాద్, బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధ, రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు గజ్జల వెంకట లక్ష్మి, రాష్ట్ర ఉద్యాన శాఖ సలహా మండలి సలహాదారులు పి. శివ ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు.ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం 16,004 మంది చిరు వ్యాపారులకు మంజూరైన రూ.16,93,37,000లతో పాటు. 20,105 మంది మహిళలకు మంజూరైన రూ. 44,41,899 ల వడ్డీ రాయితీ మొత్తం మెగా చెక్కును లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జగనన్నతోడు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

**కడప :** కడప నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు ప్రీతం రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజలకు అసౌకర్యం, ఇబ్బందులు పడకుండా రోడ్లు, డ్రెయినేజీ కాలువల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను కోరారు. మాసాపేట సర్కిల్ నుంచి మార్కెట్ యార్డు వరకు జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. స్థానిక వ్యాపారవేత్తల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. మూడు నెలలుగా డ్రైనేజీ, రోడ్ల పనుల్లో జాప్యం వల్ల రూ.కోట్ల రూపాయల వరకు ఆర్థిక నష్టం వాటిల్లిందని వెలుగులోకి వచ్చిందన్నారు. ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని, ప్రస్తుత పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులు సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీఖాన్, మాజీ కార్పొరేటర్ రహమతుల్లా ఖాన్, సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నరసింహులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోటీలు

**కడప :** జిల్లా యువజన సర్వీసుల శాఖ స్టెప్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కడప నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో క్రీడా పోటీలు, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, స్కిప్పింగ్, పరుగు పందెం, సాంస్కృతిక విభాగంలో జానపద నృత్యం, జానపద గేయం, వక్తృత, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈనెల 12న జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమం సందర్భంగా బహుమతులు ప్రదానం చేస్తామని స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, సూర్య రావు, ఎన్ఎస్ఎస్ అధికారులు గోవిందరెడ్డి, షకీలా బేగం, స్టెప్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

**కడప :** ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టం 2022ను వెంటనే రద్దు చేయాలని కడప జిల్లా కోర్టు ఎదుట గురువారం న్యాయవాదులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాది కర్నాటి భువన ఏకాదశిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భూములపై యాజమాన్య హక్కులకు సంబంధించి ఒక ప్రత్యేక చట్టం తీసుకువచ్చిందని, ఈ చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. భూ వివాదాలకు సంబంధించి ఈ చట్టం న్యాయ వ్యవస్థ పరిధిని, అధికారాలను దూరం చేస్తుందని, తీర్పులిచ్చే అధికారాన్ని కోర్టుల నుండి ప్రభుత్వ అధికారుల చేతుల్లోకి తీసుకువెళ్తుందని అన్నారు. ఈనెల 12న కోటిరెడ్డి సర్కిల్ నుంచి కలెక్టరేట్ బంగ్లా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయ వాదులు రామ కొండయ్య, ఏపీ న్యాయవృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సింగనమల సుమన్, రాంప్రసాద్ రెడ్డి, పి.యస్. బాల సుబ్రమణ్యం, సంపత్ కుమార్, గుర్రప్ప, ధీరజ్, వి. సురేష్ పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కృష్ణ చైతన్యరెడ్డి

**వల్లూరు :** మండలంలోని గంగాయపల్లెలో అచ్చింత్రా యపల్లె ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి తనయుడు, యువ నాయకుడు పుత్తా కృష్ణచైతన్యరెడ్డి ప్రారంభించారు. ఇరుజట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైతన్యరెడ్డి మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సహజమని క్రీడాస్ఫూర్తితో ఆడి స్నేహాభావాన్ని పెంపొం దించుకోవాలన్నారు. యువత చదువు, ఉద్యోగాలతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్‌రెడ్డి, , మామిళ్ళ చెన్నారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి దర్శ వెంకట సుబ్బరాయుడు, చిట్టిబాబు క్రీడాకారులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్య కోర్సులలో ఉచిత శిక్షణ

**కడప అర్బన్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య వృత్తి విద్య కోర్సులలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజినల్ కో-ఆర్డినేటర్ ఎన్. సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోలార్ పివి ఇన్‌స్టాలర్ సూర్యమిత్ర, సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్, ఫ్రంట్ ఆఫీస్ అసోసియేట్, అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్, ప్రొడక్షన్ మెషిన్ ఆపరేటర్, రిటైల్ సేల్స్ అసోసియేట్, జనరల్ డ్యూటీ అసిస్టెంట్, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నారని పేర్కొన్నారు.


ధర్నా చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

## పండుగ పూటా పస్తులేనా..!

- పెండింగ్ వేతనాలివ్వాలని ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు**

మూడు నెలలుగా తమకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు కోరారు. ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు శివశక్తి మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు అందని విషయం అధికారులకు ఏజెన్సీ నిర్వాహకులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇఎస్ఐ, పిఎఫ్ సక్రమంగా జమ చేయడం లేదన్నారు. కార్మికులకు యూనిఫాం సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. రెండు రోజుల్లో సంక్రాంతి పండుగ వస్తోందన్నారు. వీరి నిర్వాకం వల్ల పండుగ పూట కూడా పస్తులుండాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో ధర్నాను కొనసాగిస్తామని కార్మికులు తెలిపారు.

## సంక్రాంతి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ప్రజాశక్తి - చాపాడు**

మైదుకూరు శ్రీలక్ష్మీ మాధవరాయ స్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరగనున్న సంక్రాంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డిని కమిటీ సభ్యులు గురువారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు మాట్లాడుతూ సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రముఖులను ఆహ్వానిస్తున్నామన్నారు. నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త నాగిరెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్, మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్రను ఆహ్వానించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఎలిసెట్టి ప్రసాద్, జిటి శ్రీధర్, కెవి రామకృష్ణ పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న కమిటీ సభ్యులు

## నేడు బి.కొత్తపల్లెలో పలువురు టిడిపిలో చేరిక

**ప్రజాశక్తి - ఖాజీపేట**

మండల పరిధిలోని బి.కొత్తపల్లె గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం టిడిపిలో చేరనున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మీరెడ్డి గురువారం తెలిపారు. మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరనున్నారని చెప్పారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లక్ష్మీరెడ్డి పిలుపునిచ్చారు.

## ప్రయివేట్ టీచర్లపై ఒత్తిడిని ఆపాలి

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)**

జిల్లాలోని ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సంక్రాంతి సెలవులు ఇవ్వకుండా, అడ్మిషన్ల పేరుతో వారిపై ఒత్తిడిని ఆపాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గురం దేవేంద్ర రాజ్, ఎస్ఎఫ్ఐ సురేష్ డిమాండ్ చేశారు. అలాంటి విద్యా సంస్థల యాజమాన్యాలపై ఆశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి పండుగ వారం రోజులు సొంత ఊళ్లకు వెళ్లాలనే ఆశ వారిలో ఉంటుందన్నారు. నెలకు ఒక అడ్మిషన్ తప్పనిసరిగా చేర్పించాలని టార్గెట్ విధిస్తూ సెలవుల్లో కూడా ఒత్తిడి తీసుకువస్తున్నారని తెలిపారు. అలా చేయకపోతే వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని వేధిస్తున్నారని తెలిపారు. ఇలాంటి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.


మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దేవేంద్రరాజ్

## చెడ్డపేరు తెస్తున్న ఎక్సైజ్ అధికారులు : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు**

ఎక్సైజ్ అధికారుల మితిమీరిన లంచగొండితనంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎక్సైజ్ అధికారులపైన పలు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గురువారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. [illegible] పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా బార్లు నడుస్తున్నా వాటిపై ఏమి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. పేదల జోలికొస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తానన్నారు.

## సామాజిక న్యాయ శిల్పం పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 125 అడుగుల ఎత్తు భారీ విగ్రహం ప్రారంభిస్తున్న సందర్భంగా బాపూజీ సామాజిక న్యాయ శిల్పం పోస్టర్‌ను ఆవిష్కరించారు. స్థానిక నంబర్ వన్ స్కూల్ ఆవరణలో గురువారం వక్తలు మాట్లాడుతూ ప్రతి ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీలు ఈ నెల 19న విజయవాడకు తరలివెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, డైరెక్టర్ హాలీ గంగాధర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ భాస్కర్, చంద్రమౌళి [illegible] కొన్నెలప్ప బొగ్గిటి పురుషోత్తం డానియల్, రంగనాయకులు, మల్లికార్జున, కో-ఆప్షన్ చంద్రమౌళి, లక్ష్మి భార్గవి, లక్ష్మి ప్రసన్న, నాయకులు ఎర్రా వెంకట సుబ్బయ్య, కృష్ణమూర్తి, కొండయ్య, కోరా భాస్కర్, [illegible], కిరణ్, సంపత్, శ్రీరాములు, గుల్జార్, ప్రజలు పాల్గొన్నారు.

## రేపటి నుంచి సురభి నాటకోత్సవాలు

**ప్రజాశక్తి - వేంపల్లె**

సంక్రాంతి పండగను పురస్కరించుకొని పులివెందులలో ఈనెల 13 నుంచి 18వ తేదీ వరకు సురభి నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సంపతి దివిజా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సంక్రాంతి సంబరాల్లో భాగంగా పులివెందులలోని రాణితోపులో ప్రఖ్యాత కళాకారులచే గొప్ప నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నాటకోత్సవాలు ప్రసిద్ధి గాంచిన సురభి పుట్టినిల్లు పులివెందుల కావడం గొప్ప విషయమన్నారు. రాణితోపు ప్రవేశ రుసుం తీసుకొని వెళ్లిన వారు సురభి నాటక ప్రదర్శనను ఉచితంగా తిలకించవచ్చు అన్నారు. నాటక ప్రదర్శన ప్రతిరోజూ సాయంత్రం 6.30 నుండి 8.30 గంటల వరకు వినాయక నాట్య మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 13న మాయాబజార్, 14న భక్తప్రహ్లాద, 15న పాతాళ భైరవి, 16న శ్రీకృష్ణ తులాభారం, 17న బాలనాగమ్మ, 18న శ్రీవెంకటేశ్వర శ్రీనివాస కళ్యాణం నాటకాలు ప్రదర్శించనున్నట్లు చెప్పారు. సంక్రాంతి సంబరాలలో ప్రజలు ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అడ్డగోలు తవ్వకాలు.. అడ్డుకోని అధికారులు

**ప్రజాశక్తి - కొండాపురం**

మండలంలో అక్రమంగా, అడ్డగోలుగా కొండల్లో తవ్వకాలు చేపడుతున్నారు. ఇవేవీ పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. గండికోట ముంపువాసుల ఇళ్ల నిర్మాణాలకు కావలసిన మట్టిని తవ్వుకోవడానికి మాత్రం అధికారులు అడ్డు చెబుతున్నారు. కేసులు పెడుతున్నారు. అయితే జాతీయ రహదారి పనుల కోసం సి.ఆర్. అసోసియేట్ సంస్థ చేసే అడ్డగోడలు తవ్వకాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. జాతీయ రహదారి 67 రోడ్డు నిర్మాణం పనుల కోసం కొండాపురం సమీపంలో ప్రభుత్వం అధికారికంగా నిర్ణీత పరిధి, నిర్ణీత పరిమాణంలో మట్టిని తీసుకోవడానికి అనుమతులు మంజూరు చేసిందని అధికారులు అంటున్నారు, కానీ రోడ్డు నిర్మాణం సంస్థ సి.ఆర్.అసోసియేట్ మాత్రం నిబంధనలు ఉల్లంఘించి ఇక్కడి కొండలలో ఎక్కడ పడితే అక్కడ అడ్డగోలుగా తవ్వకాలు చేపడుతున్నా.. వాటిని మాత్రం రెవెన్యూ అధికారులు అడ్డుకోవడం లేదు. మండలంలోని కొండాపురం ఎస్‌సి కాలనీ సమీపం నుండి ముచ్చుమర్రి పునరావాస కాలనీ వరకు ఉన్న కొండల్లో ఉన్న చెట్లను తొలగించి ఎక్కడపడితే అక్కడ తవ్వకాలు చేసుకుంటూ మట్టిని తరలిస్తున్నారు. తద్వారా ఆయా కాలనీల ప్రజలు దుమ్ము, ధూళితో అల్లాడిపోతున్నారు. ముంపువాసులకు జీవనోపాధి అయిన పశువులు, గొర్రెలు, మేకలకు కావలసిన పచ్చిక బయళ్లను నాశనం చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సి.ఆర్.అసోసియేట్ సంస్థ అడ్డగోలు తవ్వకాలపై అధికారులు ఎందుకు ఉపేక్షిస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఆ సంస్థ చేపట్టిన అడ్డగోలు తవ్వకాలను అడ్డుకొని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజాజీవనానికి ఆటంకం లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.


ఇష్టారాజ్యంగా చేస్తున్న తవ్వకాలు

# పులివెందులకు క్లీన్ సిటీ అవార్డు


అవార్డు అందుకున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

న్యూఢిల్లీ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పులివెందుల మునిసిపాలిటీకి క్లీన్ సిటీ అవార్డు వచ్చింది. ఈ అవార్డును గురువారం వైసిపి పులివెందుల మునిసిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్ అందుకున్నారు. ఈ సందర్భంగా వారు ఫోను ద్వారా మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి పులివెందుల మునిసిపాలిటీకి అడిగిన వెంటనే అన్ని వసతులు కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి, పాడా అధికారి అనిల్‌కుమార్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన పులివెందుల ప్రజలకు పేరుపేరున ప్రత్యేక కృతజ్ఞతలు, మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అనుమతిలేని లేఅవుట్లలో హెచ్చరిక బోర్డులు

**ప్రజాశక్తి - చాపాడు**

కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఎపిఒ కృష్ణసింగ్ ఆధ్వర్యంలో చాపాడు గ్రామ పంచాయతీలో అనుమతి లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన లే అవుట్లలో గురువారం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ ఎదురుగా సర్వే నెం 35,60లలో విస్తీర్ణం 2 ఎకరాలు, పిహెచ్‌సి పక్కన సర్వే నెం.105లో 2.82 ఎకరాలు, నక్కలదిన్నె రూట్‌లో సర్వే నెం.64-2ఎలో 2 ఎకరాల్లో, పాత గ్రామ పంచాయతీ భవనం పక్కన సర్వే నెం.41లో 1.50 ఎకరాల్లో లే అవుట్లు ఏర్పాటు చేసిన భూ యజమానులకు నోటీసులు అందజేసినా కూడా వారి నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. దీంతో అనుమతి లేని లేఔట్లలో నోటీసు బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. అనుమతులు లేని లేఅవుట్‌లో ప్లాట్లు కొనడం, అమ్మడం చట్టరీత్యా నేరమన్నారు. వాటిలో భవన నిర్మాణ అనుమతులు ఇవ్వరని తెలిపారు. తప్పనిసరిగా కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారుల వద్ద లేఅవుట్ అనుమతులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ జెపిఒ ఇందు, ప్లానింగ్ సెక్రెటరీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనుంజయ బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న అధికారులు

# హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి


డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న డ్రైవర్లు

**ప్రజాశక్తి - ఎర్రగుంట్ల**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఆంధ్ర డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిలమకూరు ఐసిఎల్ ఫ్యాక్టరీ వద్ద గురువారం లారీ డ్రైవర్లు, క్లీనర్లు నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. డ్రైవర్లు మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ఈనాడు భారత ప్రభుత్వం అమలు చేయాలని అనుకుంటున్న హిట్ అండ్ రన్ చట్టంలో డ్రైవర్లకు 10ఏళ్లపాటు జైలు శిక్ష, రూ.7 లక్షల జరిమానా విధిస్తే.. వారి నిరుపేద కుటుంబాలు, జీవితాలు పూర్తిగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కడప జిల్లా కమిటీ ఆల్ ఆంధ్ర డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కెఆర్‌టి కుమార్, హుస్సేన్, పాములేటి, క్రరి బాబు, కుళ్లాయప్ప, శివారెడ్డి, ఖాదర్‌బాషా పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని ఆల్ ఆంధ్ర డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పులివెందుల కమిటీ సభ్యులు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డికి వినతి పత్రమిచ్చారు. జిల్లా సెక్రటరీ ప్రతాప్, జాయింట్ సెక్రెటరీ మహేంద్ర, పుల్లయ్య, బాబావల్లి, ప్రతాప్, సూర్య నారాయణ, గంగాధర, రాజా, రామాంజనేయులు, నిత్య పూజయ్య పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

- నేడు జాతీయ యువజన దినోత్సవం

**ప్రజాశక్తి - కడప అర్బన్**

స్వామి వివేకానంద ఈ పేరు వినగానే ప్రతి ఒక్క భారతీయుని మది పులకిస్తుంది. ప్రతి ఏటా జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. యువతకు స్ఫూర్తి ప్రదాత అయిన స్వామి వివేకానంద జయంతి వేడుకలను నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో వారం రోజులపాటు వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాలలో ఘనంగా నిర్వహించనున్నారు. ఎన్.వై.కె జిల్లా యువ అధికారి కె.మణికంఠ ఆధ్వర్యంలో తొలుత వైవీయూలో యువజన దినోత్సవాన్ని ఈనెల 12వ తేదీ నిర్వహిస్తున్నారు. ఆపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న యువజన సంఘాలు, మహిళా మండళ్ళ ఆధ్వర్యంలో సాంస్కతిక సంబరాలు, క్రీడా పోటీలు, వ్యాసరచన, వక్తత్వ పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు. జిల్లాకు సంబంధించిన స్వాతంత్ర్య సమర యోధులు, కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న వీరులు, సరిహద్దుల్లో పనిచేసిన మాజీ సైనికులను సన్మానిస్తారు. గత ఏడాది అక్టోబర్ 2న జాతీయ నాయకులకు నివాళులు అనే కార్యక్రమం పై నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలకు విశేష స్పందన లభించింది. కడప జిల్లా నుంచి జానుకొండ అరుణ అనే యువతీ జిల్లా స్థాయిలో గెలుపొంది. రాష్ట్రస్థాయికి వెళ్లి భారత అత్యున్నత పార్లమెంటులో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనడం విశేషమైన చెప్పవచ్చు. వైఎస్ఆర్ జిల్లా యువతీ యువకులకు చాపాడు మండలంలోని సిబిఐటి కళాశాలలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించారు. అన్నమయ్య జిల్లాకు సంబంధించి రాయచోటిలోని ఎస్ఎస్ఐటి కళాశాలలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో పోయెట్రీ డాన్స్, కల్చర్ పెయింటింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి యువతరం లో ఉత్సాహం నింపారు. విజేత అయిన వారికి సర్టిఫికెట్లు, బహుమతులను ప్రదానం చేశారు. గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించేలా వాలీబాల్, కబడ్డీ పోటీలను ఏటా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. నెహ్రూ యువ కేంద్రానికి, యువతకు మధ్య వారధిగా పనిచేసే వారినే జాతీయ యువ వాలంటీర్లు (ఎన్‌వైవి) అంటారు. వీరికి నెహ్రూ కేంద్రం ద్వారా ప్రతినెల రూ. 5000 గౌరవ వేతనం చెల్లిస్తారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 23 మంది వాలంటీర్లు పనిచేస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాలను వారికి కేటాయించిన తాలూకా ( బ్లాకు )లలో చేపడతారు. ఇక్కడ నేషనల్ యూత్ వాలంటీర్లుగా పనిచేసిన చాలామంది ప్రస్తుతం ఉన్నత స్థానాలలో ఉండడం విశేషం. ఈనెల 12 నుంచి నిర్వహిస్తున్న జాతీయ యువజన వారోత్సవాల విజయవంతం చేసేందుకు జాతీయ యువ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని జిల్లా యువ అధికారి మణికంఠ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న యువజన సంఘాలు, మహిళా మండళ్ళు, స్వచ్ఛంద సేవా సంస్థలు జాతీయ యువజన వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

# రాజకీయ లబ్ధి కోసమే జడ్‌పిటిసిపై బురద

**ప్రజాశక్తి - వేంపల్లె**

రాజకీయ లబ్ధి కోసం జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డిపై బురద జల్లడం సిగ్గుచేటని మాజీ ఎంపిపి గోగుల కొండయ్య, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, భారతి, హబిబుల్లా పేర్కొన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపిటిసిలు మాట్లాడుతూ.. వేంపల్లె మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధికి పాటుపడుతున్న రవికుమార్‌రెడ్డిపై అవినీతి మరకలను టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అంటించడం శోచనీయమన్నారు. వార్డు కూడా గెలవలేని రామమునిరెడ్డి టిడిపి అధిష్టానం వద్ద మార్కులు పొందేందుకు విమర్శలు చేస్తున్నారన్నారు. గిడ్డింగివారిపల్లె చెరువులో అవినీతి జరిగిందని టిడిపి అరోపణలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. అవినీతిపై చర్చించడానికి ఎప్పుడైనా, ఎక్కడికైనా టిడిపి నాయకులు పిలిస్తే అక్కడికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అవినీతి జరిగిందని తెలితే జడ్‌పిటిసితోపాటు ఎంపిటిసిలు అందరం కలిసికట్టుగా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. రామమునిరెడ్డి మాటలు విని టిడిపికి ఉన్న కొద్దిపాటి ఓట్లను పోగొట్టుకోవద్దని హితవు పలికారు. గతంలో వేంపల్లె గ్రామం ప్రశాంత వాతావరణంలో ఉండేదన్నారు. వ్యక్తిగత కక్షలకు పోలేదని చెప్పారు. సమావేశంలో ఎంపిపి లక్ష్మి గాయత్రి, ఎంపిటిసిలు బ్రహ్మయ్య, అసనయ్య, బాబా షరీఫ్, మణిగోపాల్ రెడ్డి, వైసిపి నేత జయరాం, సుబ్బారెడ్డి, ముత్యాల రమేష్‌బాబు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న ఎంపిటిసిలు



మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి

## ఎక్కడికెళ్లినా చంద్రబాబుకు బ్రహ్మరథం

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని జిల్లా టిడిపి అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి తెలిపారు. స్థానిక వైఎంఆర్ కాలనీలోని తన కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19న కమలాపురం పరిధిలో రా కదలి రా కార్యక్రమం జరగనుందన్నారు. చంద్రబాబు అక్కడ రాష్ట్ర, జిల్లా అభివృద్ధి, సంక్షేమం, కుంభకోణాలు, అక్రమాలు గురించి మాట్లాడనున్నారన్నారు. జగన్ ఇంతవరకు ప్రభుత్వ ఆస్తులను, ఆదాయాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చారన్నారు. రానున్న 25 ఏళ్ల ప్రజలు మద్యం తాగుతారని, దానిపై రానున్న ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టారన్నారు. జిల్లాకు వైసిపి చేసిందేమీలేదన్నారు. జగన్ పాలన రాతి యుగాన్ని తలపిస్తోందన్నారు. చంద్రబాబు పర్యటనలో టిడిపి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు అందరూ పాల్గొనలన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు సానా విజయభాస్కర్‌రెడ్డి, టప్ప బాషా, లాయర్ గుర్రప్ప, సిద్ధయ్య, సుబ్బరాజు పాల్గొన్నారు.

**అభివృద్ధి కావాలంటే బాబు రావాలి**

**పులివెందుల టౌన్ :** అభివృద్ధి కావాలంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి బీటెక్ రవి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పాత రవీంద్రనాథ స్కూల్ వీధి, నెహ్రూ నగర్, చౌడమ్మ దేవాలయం వీధి, సుంకులమ్మ దేవాలయం వీధిలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ.. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివెందులలో తెలుగుదేశంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ సతీమణి మారెడ్డి లతరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జగన్ విధ్వంస పాలనకు చరమగీతం పాడాలి**

**జమ్మలమడుగు రూరల్ :** వచ్చే ఎన్నికల్లో జగన్ విధ్వంస పాలనకు చరమగీతం పాడాలని టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎపి ప్రజలకు వైసిపి చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ఎత్తిచూత్తి పేందుకు చంద్రబాబు రా..కదలిరా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ అవినీతి, అన్యాయాలపై వెల్లువెత్తుతూ టిడిపి దూసుకు పోతోందన్నారు. సభలకు వచ్చే జనాన్ని చూసి జగన్‌లో వణుకు మొదలైందన్నారు. ఇదే తెలుగుదేశం పార్టీ తొలి విజయమన్నారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలో అన్ని సీట్లు గెలవబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండయ్య యాదవ్, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సూర్య పెద్దిరాజు, శ్రీనివాసరెడ్డి, నెల్సన్‌కుమార్, చెన్నయ్య, వెంకటశివారెడ్డి, జయచంద్ర, ఫిలిప్ పాల్గొన్నారు.

**ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్ ) :** నియోజకవర్గ పరిధిలో కొత్తపల్లి పంచాయతీ మీనాపురంలో టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి భార్య మౌనిక, అక్క హరిత గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు టిడిపి కరపత్రాలు పంచుతూ ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చింతకుంట రామ్మోహన్ నాయుడు, పి.శివకృష్ణనాయడు, ఎం.వెంకటయ్య, కె షరీఫ్, సి విజయ్ నాయుడు, కె రియాజ్, సుభహాన్, పి.విజయ, జి మబ్బువలి, పి.మునిలక్ష్మి, కె. జుబేదా, ఎన్ వెంకటసుబ్బయ్య, అన్నయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బేస్‌బాల్ పోటీలో పులివెందుల విద్యార్థి ప్రతిభ

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాయపూర్‌లో ఈ నెల2 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించిన 67వ జాతీయస్థాయి ఎస్‌జిఎఫ్‌యు-17 బేస్‌బాల్ పోటీలో పులివెందులకు చెందిన యశ్వంత్ కుమార్ ప్రతిభ చూపారు. స్థానిక బాకరాపురానికి చెందిన శ్రీనివాసులు, రాధ కుమారుడు యశ్వంత్ కుమార్ పట్టణంలోని ప్రభుత్వ రవనప్ప సత్రం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. జాతీయ స్థాయి పోటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు నాలుగో స్థానంలో నిలిచింది. ప్రతిభ చూపిన యశ్వంత్ కుమార్‌ను రవణప్ప సత్రం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.


తల్లిదండ్రులతో యశ్వంత్‌కుమార్

## ఆమ్‌అద్మీ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

**వేంపల్లె :** ఆమ్‌అద్మీ పార్టీ అభివృద్ధికి యవత కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా, దాదాపీర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఇమామ్ నగర్ వీధిలోని వాసీమ్, ఆశ్వీరాదం, ఇమ్రాన్‌లతోపాటు గురువారం పలువురు యువత ఆమ్‌అద్మీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువతకు కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత పాలన అందించేది ఆమ్‌అద్మీ పార్టీ ఒక్కటే అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై అప్పుల భారం పెంచాయన్నారు. కేజ్రీవాల్ నాయకత్వాన్ని ప్రతి ఒక్కరూ బలపరచాలని కోరారు. కార్యక్రమంలో ఆమ్‌అద్మీ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శులు అబ్దుల్, పీరు సాహెబ్, సమీర్, ఖాజా, సిరాజ్, ఖదీర్ పాల్గొన్నారు.

## రసవత్తరం.. ఆటల పోటీలు

**ప్రజాశక్తి - వేంపల్లె**

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆట స్థలంలో జరుగుతున్న ఆటల పోటీలు గురువారం రసవత్తరంగా కొనసాగినాయి. మండలస్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడా ప్రాంగణం క్రీడాకారులతో నిండి పోయింది. క్రికెట్, ఖోఖో, కబడ్డీల్లో మహిళా క్రీడా కారులు కూడా పాల్గొనడంతో ఆటలు రసవత్తరంగా జరిగాయి. ఆయా క్రీడాపోటీలను ఎంపిడిఒ సంపతి దివిజా పర్యవేక్షణలో క్రీడా కారులను ప్రోత్సాహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, 3వ సచివాలయం కార్యదర్శి ప్రసాద్, కాపునాడు యవజన సంఘం ఉపాధ్యక్షుడు కావలి కృష్ణతేజ, ఎంపిటిసి, వైసిపి నేతలు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు. **లింగాల :** గ్రామీణ క్రీడలు ప్రతి ఒక్కరికీ మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎంపిడిఒ సురేంద్రనాథ్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన లింగాలలో ఆడదాం ఆంధ్ర క్రీడల పోటీలు నిర్వహించారు. ముందుగా నాలుగు పంచాయతీల క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఇందులో కోమనూతల పంచాయతీ విన్నర్‌గా నిలిచింది. అనంతరం పెద్ద కుడాల, పార్లపల్లి, తాటిరెడ్డిపల్లి, కామసముద్రం గ్రామాల యువకులు కబ్బడ్డీ పోటీలో పాల్గొన్నారు. గుణకణపల్లి, మురారి చింతల, లింగాల, చిన్న కుడాల గ్రామాల యువకులకు వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. శుక్రవారం మహిళ వాలంటీర్లకు, పంచాయతీ కార్యదర్శులకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ సురేంద్రనాథ్ తెలిపారు. **ముద్దనూరు :** స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర మండలస్థాయి పోటీలు ముగిశాయి. కబడ్డీ, వాలీబాల్, కోకో, బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించారు. పోటీల్లో కబడ్డీ విభాగంలో యామవరం.. కోకో విభాగంలో ముద్దనూరు.. షటిల్ విభాగంలో ముద్దనూరు..వాలీబాల్‌లో ముద్దనూరు విజేతలుగా నిలిచాయి. ఎంపిడిఓ సూర్యనారాయణ రెడ్డి, ఎంఇఒలు సుబ్బారావు, నాగేశ్వర్ నాయక్, ప్రధానోపాధ్యాయుడు రాజబాబు పర్యవేక్షించారు. గెలుపొందిన టీంలు నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పిడిలు మాధవరెడ్డి, ఇజ్రాయిల్ తెలిపారు. ప్రయివేట్ పాఠశాల పిఇటిలు నరేష్, ఇంద్ర, యోగా మాస్టర్ రామ్‌కుమార్, ప్రజలు పాల్గొన్నారు.